www.prepp.in

Prepp
Your Personal Exams Guide

**Lang. Code : 18**

इस पुस्तिका में **20** पृष्ठ हैं ।
This booklet contains **20** pages.

# ATA-19-II

**प्रश्न-पत्र II / PAPER II**
**तेलुगु भाषा परिशिष्ट**
**Telugu Language Supplement**
**भाग IV & V / PART IV & V**

परीक्षा पुस्तिका संकेत
**Test Booklet Code**

**E**

परीक्षा पुस्तिका संख्या
**Test Booklet No.**

**इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए ।**
**Do not open this Test Booklet until you are asked to do so.**
**इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ 19 व 20)पर दिए निर्देशों को ध्यान से पढ़ें ।**
**Read carefully the Instructions on the Back Cover (Page 19 & 20) of this Test Booklet.**

**तेलुगु में निर्देशों के लिए इस पुस्तिका का पृष्ठ 2 देखें । / For instructions in Telugu see Page 2 of this Booklet.**

## परीक्षार्थियों के लिए निर्देश

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका की एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो या तो भाग IV (भाषा I) **या** भाग V (भाषा II) **तेलुगु** भाषा में देना चाहते हैं, लेकिन **दोनों नहीं** ।
2. परीक्षार्थी भाग I एवं भाग II **या** III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से ।
3. अंग्रेज़ी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग IV व भाग V के अन्तर्गत दिए गए हैं । भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं ।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं उत्तर पत्र पर निशान लगाने के लिए **केवल काले/नीले बॉल पॉइंट पेन** का प्रयोग करें ।
5. इस भाषा पुस्तिका का **संकेत** है E । यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट पुस्तिका का संकेत, उत्तर पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है । अगर यह भिन्न हो, तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं, जो प्रत्येक 1 अंक का है :
   भाग-IV : भाषा-I (तेलुगु) (प्र. 91 से प्र. 120)
   भाग-V : भाषा-II (तेलुगु) (प्र. 121 से प्र. 150)
7. भाग-IV में भाषा-I के लिए 30 प्रश्न और भाग-V में भाषा-II के लिए 30 प्रश्न दिए गए हैं । इस परीक्षा पुस्तिका में केवल तेलुगु भाषा से संबंधित प्रश्न दिए गए हैं । **यदि भाषा-I और/या भाषा-II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगु के अलावा है तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लीजिए । जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए ।**
8. **परीक्षार्थी भाग-V (भाषा-II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा I (भाग-IV) में चुनी गई भाषा से भिन्न हो ।**
9. रफ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें ।
10. सभी उत्तर केवल OMR उत्तर पत्र पर ही अंकित करें । अपने उत्तर ध्यानपूर्वक अंकित करें । उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है ।

## *INSTRUCTIONS FOR CANDIDATES*

1. This booklet is a supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part IV (Language I) **OR** Part V (Language II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Part I and Part II **OR** III from the Main Test Booklet and Parts IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part IV and Part V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Black/Blue Ball Point Pen only** for writing particulars on this page / marking responses in the Answer Sheet.
5. The CODE for this Language Booklet is **E**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Test Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **two** Parts, IV and V, consisting of **60** Objective Type Questions, each carrying 1 mark :
   Part-IV : Language I - (Telugu) (Q. 91 to Q. 120)
   Part-V : Language II - (Telugu) (Q. 121 to Q. 150)
7. Part-IV contains 30 questions for Language-I and Part-V contains 30 questions for Language-II. In this Test Booklet, only questions pertaining to Telugu language have been given. **In case the language/s you have opted for as Language-I and/or Language-II is a Language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that language. The language being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part -V (Language-II) in a language other than the one chosen as Language-I (in Part-IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

परीक्षार्थी का नाम (बड़े अक्षरों में) : ____________________
Name of the Candidate (in Capitals) :
अनुक्रमांक : (अंकों में) ____________________
Roll Number : in figures
: (शब्दों में) ____________________
: in words
परीक्षा केन्द्र (बड़े अक्षरों में) : ____________________
Centre of Examination (in Capitals) :
परीक्षार्थी के हस्ताक्षर : ____________ निरीक्षक के हस्ताक्षर : ____________
Candidate's Signature : Invigilator's Signature :
Facsimile signature stamp of
Centre Superintendent ____________________

E

www.prepp.in



**Lang. Code : 18**

ఈ చిన్న పుస్తకములో **20** పుటలు కలవు.

# ATA-19-II

## ప్రశ్న పత్రం II
## తెలుగు భాష సప్లిమెంట్
## భాగము IV మరియు V

పరీక్ష పుస్తక సంకేతం

**E**

**మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరవమని చెప్పే వరకు తెరవవద్దు.**

**ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (పేజీ 19 మరియు 20) లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.**

**పరీక్షార్థులకు సూచనలు :**

1. ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండిటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.
2. పరీక్షార్థి భాగము I మరియు భాగము II లేక III లకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.
3. ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు భాగము V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.
4. ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం నీలం రంగు గల బాల్ పాయింటు పెన్నును మాత్రమే ఉపయోగించాలి.
5. ఈ భాష పుస్తక సంకేత **E.** జవాబు పత్రాలలో సైడ్**-2** పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను మార్పు చేయించు కొనడం తప్పనిసరి.
6. ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (అబ్జెక్టివ్ టైప్) **60** ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించడమైనది :

   భాగం IV : భాష I – (తెలుగు) (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)

   భాగం V : భాష II – (తెలుగు) (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)
7. భాగం IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. **మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కన్నా వేరైనది అయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.**
8. **పరీక్షార్థి భాగము V (భాష II) లోని ప్రశ్నలును (భాగము IV లో) ఎంపిక చేసుకొన్న భాష I (భాష IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.**
9. చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.
10. జవాబులు **OMR** జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ______________________________

పరీక్షార్థి క్రమ సంఖ్య : (అంకెలలో) ______________________________

: (అక్షరాలలో) ______________________________

పరీక్షా కేంద్రంపేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ______________________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) ______________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ______________

Facsimile signature stamp of

Centre Superintendent ______________________________

అభ్యర్థులు తెలుగును భాష-I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము - IV లోని (ప్రశ్న సంఖ్య **91-120** లకు) సమాధానాలు రాయాలి.

Candidates should attempt the questions from **Part-IV [Q.No. 91 – 120]**, if they have opted **TELUGU** as **LANGUAGE – I** only.

## భాగము – IV

## భాష –I

## తెలుగు

అభ్యర్థులు తెలుగును భాష – I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము - IV లోని ప్రశ్న సంఖ్య 91-120 లకు సమాధానాలు రాయాలి.

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన వ్యాస భాగామును చదివి, **91** నుండి **99** వరకు గల ప్రశ్నలకు సమాధానములు రాయండి.

ఆంగ్ల విద్యావ్యాప్తి ఫలితముగా దేశీయులలో స్వదేశోద్ధరణ సంకల్పము వేరూరసాగినది. 1851 లో కలకత్తాలో 'British Indian Association' అను ప్రజా సంస్థ స్థాపించబడినది. దేశీయుల హక్కుల రక్షణకొరకై ఆంగ్ల ప్రభుత్వము నెదుర్కొనుటకీ సంస్థ ప్రభవించినది. దీని స్థాపకులలో హరిశ్చంద్రముఖర్జీ, రాజేంద్రలాల్ మిత్ర, ప్రసన్నకుమార టాగూరు ప్రముఖులు. 1854 లో స్థాపించిన 'Hindu Patriot' అను పత్రికకు కొంతకాలము 'విలేఖరి'గా, తరువాత సంపాదకుడుగా హరిశ్చంద్రముఖర్జీ సమర్థతతో నిర్వహించెను. సంఘసంస్కరణమునం దీతుడు ఈశ్వరచంద్ర విద్యాసాగర్ గారికి కుడిభుజముగా నిలిచెను. సిపాయి విప్లవము నణచుటకు ఆంగ్లేయులు చేసిన దుశ్చర్యల నీతడు నిర్భీకముగా ఖండించెను. దొరల యాజమాన్యమున గల నీలి మందు తోటలలో పనిచేయు రైతుల పక్షమున నిలిచి అనేక కష్ట,నష్టముల కోర్చెను.

1851 ప్రాంతములోనే జగన్నాథ్ శంకర్ స్టేట్ మున్నగు పురప్రముఖులు కలిసి బొంబాయిలో ఒక ప్రజా సంస్థను స్థాపించిరి. ఈ సంఘమునజేరి దేశోద్ధరణముకై కృషిచేసిన వారిలో దాదాభయినౌరోజీ, మంగళ్‌దాసు నాథూభాయి మున్నగువారు గణనీయులు. ఇంతకుముందే దక్షిణ భారతదేశములో ఆంగ్ల విద్యావ్యాప్తి కలిగినదని చెప్పవచ్చును. ఆంగ్లోద్యోగులకు ఉద్యోగ దృష్ట్యా దేశ భాషాపఠన మవసరమైనందున మద్రాసులో క్రీ.శ. 1812 లోనే ఒక కళాశాల స్థాపింపబడినది. ఈ కళాశాలలో తెలుగు నేర్చుకొన్నవారే క్యాంబెల్, విలియం బ్రౌన్, సి.పి. బ్రౌన్ మున్నగువారు. వీరు తెలుగు వ్యాకరణములను ఇంగ్లీషు భాషలో రచించి సారస్వతమున కెంతో సేవ చేసిరి.

1833 ప్రాంతములో ఏనుగుల వీరాస్వామయ్యంగారు, వెంబాంకం రాఘవాచార్యులుగారు, శ్రీనివాస పిళ్ళగారు కలిసి Hindu Literary Society అను ప్రజా సంస్థను స్థాపించి, సభలు జరిపి ప్రముఖులచేత ఉపన్యాసము లిప్పింపసాగిరి. దక్షిణ దేశమున దేశీయుల విజ్ఞాన వికాసమునకు కృషి చేసిన వారిలో వీరే ప్రథమగణ్యులు.

ఈ సంస్థ ఆధ్వర్యమున నాడు మద్రాసు సుప్రీంకోర్టులో అడ్వకేటు జనరల్‌గా నుండిన జార్జినార్టన్ గారిచే 1833-34 నడుమ ఆంగ్ల విద్యావశ్యకము గురించి, దేశ చరిత్రాదికముల గురించి, ప్రజల హక్కులను గురించి మహోపన్యాసము లిప్పించిరి. ఈతని ఉపన్యాసములు మద్రాసు పౌరులలో అపూర్వ రాజకీయ చైతన్యమును రేకెత్తించినవి. 1838 లో ఈ సంస్థ యాజమాన్యమున ఇంగ్లీషు కళాశాల స్థాపనావశ్యకము నుగ్గడించుచు 70 వేల మంది సంతకములతో ఒక 'మెమొరాండము' జార్జినార్టనుగారి ద్వారా నాటి గవర్నరు జనరల్‌కు అందజేయబడినది. ఉత్తరోత్తరముగా దక్షిణ దేశములో జరిగిన విద్యాభివృద్ధికి, ముఖ్యముగా ఆంగ్ల భాషా విస్తృతికి వీరాస్వామయ్య ప్రభృతులు, రామమోహన రాయల పాత్రను నిర్వహించినారని చెప్పవచ్చును.

1844 లో క్రైస్తవ మిషనరీల ఆక్రమచర్యల నరికట్టుటకు 'చెన్న పట్టణ స్వదేశ సంఘము' అనుపేర మద్రాసు నగరములో ఒక ప్రజా సంస్థ స్థాపింపబడినది. దీనికి ప్రముఖాంధ్ర వర్తకులు గాజుల లక్ష్మీనరుసు సెట్టిగారు వెన్నెముకగా నిలిచిరి. తమ పత్రికయైన 'క్రెసెంటు' లో క్రైస్తవ మతాచార్యుల కుతంత్రములను కటువుగా విమర్శింపసాగిరి. ఈయన 1845 ఏప్రిలు 9వ తేదీన ఒక అసమ్మతి సభ జరిపి, దానిలో చేయబడిన తీర్మానపు పాఠమును, 'మహజరు'ను ఇంగ్లాండులోని డైరెక్టర్లకు సొంత ఖర్చులపై పంపించెను. క్రైస్తవ మతాంతరులకు ఆస్తి హక్కు లుండవలెనని ఇంగ్లీషు ప్రభుత్వము చేయదలచిన చట్టమును సెట్టిగారి ఆందోళన ఫలితముగా ఉపసంహరించుకొనవలసి వచ్చినది.

**91.** సంఘ సంస్కరణలో ఈశ్వరచంద్ర విద్యాసాగర్‌కి కుడిభుజముగా నిలిచినది.

(1) సి.పి. బ్రౌన్
(2) విలియం బ్రౌన్
(3) శంకర్ సేట్
(4) హరిశ్చంద్ర ముఖర్జీ

**92.** బ్రిటీష్ ఇండియన్ అసోసియేషన్ లక్ష్యం ?

(1) మత ప్రచారం
(2) దేశీయుల హక్కుల రక్షణ
(3) భాషా పరిరక్షణ
(4) రైతుల పరిరక్షణ

**93.** మద్రాసులో కళాశాల స్థాపించబడిన సంవత్సరం

(1) 1851
(2) 1812
(3) 1853
(4) 1841

**94.** 'Hindu Patriot' అనే పత్రికను స్థాపించటంలో ఒకరికి ప్రమేయముంది.

(1) రాజేంద్రలాల్ మిత్ర
(2) ఈశ్వర చంద్ర విద్యాసాగర్
(3) జగన్నాథ్ శంకర్ సేట్
(4) సి.పి. బ్రౌన్

**95.** తెలుగు వ్యాకరణాలను ఇంగ్లీషు భాషలో రాయడంలో ఈ క్రింది వారిలో ఒకరికి ప్రమేయము లేదు.

(1) క్యాంబెల్
(2) విలియం బ్రౌన్
(3) సి.పి. బ్రౌన్
(4) ఏనుగుల వీరస్వామయ్యంగారు

**96.** ఈ క్రింది వారిలో ఆంగ్ల విద్యావశ్యకతను గురించి మహోపన్యాసములు ఇచ్చినదెవరు ?

(1) విలియం బ్రౌన్
(2) సి.పి. బ్రౌన్
(3) జార్జ్ నార్టన్
(4) మంగళదాస్ నాథూ భాయ్

**97.** సిపాయిల విప్లవాన్ని అణచటంలో ఆంగ్లేయులు చేసిన దుశ్చర్యలను ఖండించినది.

(1) ఈశ్వర చంద్ర విద్యాసాగర్
(2) ఏనుగుల వీరస్వామయ్యంగారు
(3) జార్జ్ నార్టన్
(4) హరిశ్చంద్ర ముఖర్జీ

**98.** చెన్న పట్టణ స్వదేశీ సంఘము ఏర్పడిన సంవత్సరం

(1) 1845
(2) 1844
(3) 1838
(4) 1833

**99.** హిందూ లిటరరీ సొసైటీ స్థాపనలో ఈ క్రింది వారిలో ఒకరికి ప్రమేయం లేదు.

(1) జగన్నాథ్ శంకర్ సేఠ్
(2) వీరస్వామయ్యం గారు
(3) రాఘవాచార్యులు
(4) శ్రీనివాస పిళ్ళ

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన పద్య భాగము చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు **100** నుండి **105** వరకు సరైన సమాధానములు రాయండి.

ఉడుగక వెండియున్ సుభటు లొక్క
మొగిన్ వెస నంటఁ దాఁకి క
వ్వడి పటుబాణ భాస్వదనివార్య
సముద్ధతిఁ జేసి మంటలో
మిడుతులు సొచ్చిన ట్లయిన మేటిమగల్
గని యీడఁబోక బ
ల్విడి మఱియున్ వడిం బొదువ వ్రేల్మిడిఁ
ద్రుంచె నతండు దోడుతోన్.

**100.** ఈ పద్యంలోని అలంకారము

(1) రూపకము (2) ఉపమ
(3) ఉత్ప్రేక్ష (4) దృష్టాంతము

**101.** కవ్వడి అనగా అర్థము

(1) వేగము (2) అర్జునుడు
(3) కవ్వించెడి (4) భీముడు

**102.** ఈ పద్యంలో చిటికెలో అనే అర్థం ఇచ్చే పదం

(1) కవ్వడి (2) బల్విటన్
(3) వ్రేల్మిటన్ (4) వటన్

**103.** 'ఉడుగ' పదంలోని గురు లఘు క్రమం

(1) UUU (2) UIU
(3) IUI (4) III

**104.** 'సుభటులు'కు ఈ పద్య సందర్భంలో అర్థం

(1) అందమైన బటులు
(2) పిరికి బటులు
(3) యోధులు
(4) అమాయకపు బటులు

**105.** ఈ పద్యంలోని ఛందస్సు ఏ వృత్తానికి చెందినది ?

(1) చంపకమాల (2) ఉత్పలమాల
(3) కందము (4) ఉత్సాహము

**106.** కౌశల పఠనం (Skilled reading) అనేది ఇది కాదు.

(1) నిర్మాణాత్మకం

(2) భావనాత్మకం

(3) ప్రగతిశీలాత్మకం

(4) ఉద్దేశాత్మకం

**107.** ఈ క్రింది వాటిలో ఒకటి విస్తృత పఠనానికి సంబంధించినది కాదు.

(1) ఇది పఠనంలో గొప్ప ఆనందాన్నిస్తుంది.

(2) ఇది లోతైన అవగాహనకు అవసరమైన సూక్ష్మ వివరణలను కూడా పఠించేందుకు ఆస్కారం-మిస్తుంది.

(3) ఇది భాషా అభ్యసనాన్ని పెంపొందిస్తుంది.

(4) ఇది పాఠ్యాంశాన్ని స్థూలంగా అర్థం చేసుకునే పఠనం.

**108.** లేఖనం యొక్క క్రమానుగత విధానం దీనిపై దృష్టిని సారిస్తుంది.

(1) క్రమం మీద మాత్రమే.

(2) ఉత్పాదకత మాత్రమే.

(3) క్రమమూ ఉత్పాదన రెండిటి మీద.

(4) మంచి దస్తూరీని వాడటం మీద.

**109.** భాషా బోధన పాఠ్యాంశాలలో సాహిత్యం చేర్చటం అనేది ఈ క్రింది వాటిలో ఏది అత్యల్ప ప్రాధాన్యం గలది ?

(1) ఇది కేవలం శ్రవణ మరియు భాషణ సామర్థ్యాన్ని మాత్రమే పెంపొందిస్తుంది.

(2) ఇది సాధికారికమైన పాఠ్యం.

(3) ఇది విద్యార్థులు పర సంస్కృతిని అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తుంది.

(4) ఇది విద్యార్థులు తమ వ్యక్తిగత స్పందనను వ్యక్తపరచేందుకు ప్రోత్సహిస్తుంది.

**110.** ఈ క్రింది వాటిలో సరైన ప్రకటన ఏది ?

(1) వాక్యార్థాన్ని విరామ చిహ్నాలు మారుస్తాయి.

(2) విరామ చిహ్నాలు వాక్యంలో ఏ మార్పులను కనీసంగా కూడా చేయలేవు.

(3) వాచకాన్ని అందంగా చెప్పటంలో విరామ చిహ్నాలు దోహదం చేస్తాయి.

(4) విరామ చిహ్నాలు వాచక పఠన క్రమాన్ని ఆటంక పరుస్తాయి.

**111.** విద్యార్థుల లేఖనాన్ని అంచనా కట్టటం అత్యంత ప్రధానం దృష్టి పెట్టాల్సిన విషయం.

(1) కచ్చితమైన స్పెల్లింగులు, వ్యాకరణం.

(2) భావాల వ్యక్తీకరణ.

(3) పద పరిమితి పాటించటం.

(4) రాసేటప్పుడు సామెతలు, నుడికారాలు ఉపయోగించటం.

**112.** NCF 2005 మార్గదర్శక సూత్రాలలో ఈ క్రింది వాటిలో ఏది చేర్చబడ లేదు ?

(1) పాఠశాలకు వెలుపల గల జీవితాన్ని జ్ఞానంలో ముడి వేయటం.

(2) రొడ్డ కొట్టుడు పద్ధతి నుంచి అభ్యసనాన్ని మార్చటం విషయంగా హామీ ఇవ్వటం.

(3) కరిక్యులమ్ అనేది పాఠ్యపుస్తక కేంద్రంగా ఉండటం.

(4) పరీక్షలను మరింత సరళతరం చేయటం మరియు తరగతి జీవితంలో అనుసంధానించటం.

**113.** వాస్తవ సమాచారం గురించి, ఏం జరిగింది, ఎప్పుడు జరిగింది, ఎక్కడ జరిగింది, అది ఎలా ముగిసింది, చర్యకు ఉప-క్రమించేసేవి తదితరమైన వాటిని పదాలలో రూపుకట్టించడాన్ని ఏమంటారు ?

(1) ప్రాజెక్ట్ పని

(2) అసైన్‌మెంట్

(3) సంఘటనాత్మక కథన రికార్డు

(4) కొలమాన సూచి (rating scale)

**114.** భాషలో విద్యార్థులు ఏమి చేస్తున్నారనేది ప్రదర్శించి చూపడానికి ఈ క్రింది వాటిలో ఏది ఉత్తమ ఆధారం కాగలదు ?

(1) నిర్ధారణ పరీక్షలో వచ్చే మార్కులు.

(2) రాయటం, మాట్లాడటంలో విద్యార్థులు వాడే భాష.

(3) జాతీయ కరిక్యులమ్ మరియు సిలబస్.

(4) భాషా లక్ష్యాలు, గమ్యాలు గురించి తెలుసుకోవటం.

**115.** వైగాట్‌స్కీ ప్రతిపాదిత 'స్కాఫోల్డింగ్' పరికల్పన ప్రకారం భాష నేర్చుకునే వారికి జమిరిగా, బృందాలుగా ఉండే వీలు ఉపాధ్యాయుడు కల్పించాలి. ఎందుకంటే ?

(1) ఉపాధ్యాయుడికి కార్య నిర్వహణ సులువుగా ఉంటుంది.

(2) విద్యార్థుల మధ్య పరస్పర సంపర్కం ఉపాధ్యాయుడికి విశ్రాంతి నివ్వటంలో ఉపకరిస్తుంది.

(3) సామాజిక సంపర్కం ద్వారా తగినంతగా నేర్చుకోవడం అనే దానికి వీలునిస్తుంది.

(4) భాష నేర్చుకోవటం నుంచి అభ్యాసకులను సామాజిక సంపర్కం వేరు పరుస్తుంది.

www.prepp.in
Prepp Your Personal Exams Guide



**116.** భాషను నేర్పటం ప్రాథమిక ధ్వనులు వాటి మిశ్రమంలు కాకుండా తేలిక వాక్యాలలో మొదలు పెట్టి బోధన చేయవచ్చు అనటం దేనిని సూచిస్తుంది ?

(1) భావప్రసారం పూర్తి వాక్యాల మీద ఆధారపడి ఉంటుంది.

(2) భాషా సముపార్జనలో ఉచ్చారణకు స్థానం లేదు.

(3) భాష నేర్చుకోవటంలో వ్యాకారణానికి, ఉచ్చారణకు సమాన స్థానం ఉంది.

(4) భావ ప్రసారానికి వ్యాకరణం అనేది ఒక ప్రధాన ప్రాతిపదిక.

**117.** ఏడవ తరగతి ఉపాధ్యాయుడు దృశ్య అభ్యాసకులకు (Visual Learners) యూ ట్యూబ్‌ను ఉపయోగిస్తాడు. వీడియోలతో బోధిస్తాడు. శ్రవణ అభ్యాసకులకు శ్రవణ యంత్రాలను వాడతాడు. అంగచాలన అభ్యాసకులకు (Kinesthetic Learners) ఇంటరాక్టివ్ ఆటలను తరగతి గదిలో ఉపయోగిస్తాడు. ఉపాధ్యాయుడు వాడిన ఈ అన్ని మల్టీమీడియా సాధనాలు ప్రతి విడి విద్యార్థికి సమకూర్చి పెట్టేది.

(1) భాషా విభిన్నతలు

(2) అభ్యసన శైలులు

(3) అభ్యసన వైకల్యాలు

(4) సాధికారిక అభ్యసన విషయాలు

**118.** జ్ఞానవాదులు (cognitivistis) ల దృక్కోణం ప్రకారం భాషా ఉపాధ్యాయుడు విద్యార్థుల పొరపాట్లను ఇలా చూడాలి.

(1) అభ్యసనంలో అవరోధం, అడ్డంకి.

(2) అభ్యాసనంలో ఆలోచనకు అంతర్దృష్టిని ఇచ్చే ఒక భాగం

(3) దోషాలు పునరుక్తం కాకుండా అప్పటికప్పుడే అక్కడికక్కడే సరిదిద్దాల్సినవి.

(4) అభ్యసించటంపట్ల వారికి గల నిర్లక్ష్యం విషయంలో తక్షణమే శ్రద్ధ చూపాల్సినవి.

**119.** తదేక శ్రవణం (Intensive listening) అనేది శ్రవణానికి సంబంధించి దేనిని సూచిస్తుంది ?

(1) శ్రద్ధ

(2) ఓర్పు

(3) క్రమశిక్షణ

(4) అభివృద్ధిపర్చటం

**120.** మౌన పఠనం ద్వారా అభ్యాసకులు ఈ క్రింది వాటిలో దేనిని అతి కనిష్ఠంగా నేర్చుకుంటారు ?

(1) పదజాలం (Vocubulary)

(2) వ్యాకరణం (Grammar)

(3) మాట్లాడే కౌశలం (Speaking Skill)

(4) పఠన కౌశలం (Reading Skill)

www.prepp.in
Prepp
Your Personal Exams Guide



**అభ్యర్థులు తెలుగును భాష-II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము - V లోని (ప్రశ్న సంఖ్య 121-150 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-V [Q.No. 121 – 150],** if they have opted **TELUGU** as **LANGUAGE – II** only.

Prepp
Your Personal Exams Guide



# భాగము – V

# భాష – II

# తెలుగు

**IMPORTANT : అభ్యర్థులు తెలుగును భాష – II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము –V లోని ప్రశ్న సంఖ్య 121-150 లకు సమాధానాలు రాయాలి.**

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన వ్యాస భాగాన్ని చదివి, **121** నుండి **128** వరకు గల ప్రశ్నలకు సరైన సమాధానములు రాయండి.

బాదామీ చాళుక్యుల్లో చివరివాడైన విజయాదిత్యుడి కాలంలో అంతర్గత కుమ్ములాటలు పెచ్చుమీరాయి. ఆ నేపథ్యంలో క్రీ.శ. 755 లో దంతిదుర్గుడు రాష్ట్రకూట రాజ్యాన్ని స్థాపించాడు. మొత్తం తెలంగాణ, రాయసీమ ప్రాంతాలు రాష్ట్రకూటుల ఏలుబడిలోకి వచ్చాయి. క్రీ.శ. 972 లో కల్యాణ చాళుక్యరాజు స్వాధీనం చేసుకునేంత వరకూ వీళ్ల రాజ్యం విలసిల్లింది. బాదామీ చాళుక్యుల పాలననే అనుసరించిన రాష్ట్రకూటులు, పల్లవుల వాస్తుశైలిలో అలంపురం, మియాపూరు, రూపాల సంగమేశ్వరం, పాతకోట, బండతాంద్రపాడు మొదలైన చోట్ల ఆలయాలను నిర్మించారు. ఇక 'సపాదలక్ష'గా పిలిచే కరీంనగర్ - నిజామాబాదు ప్రాంతాలను క్రీ.శ. 650 నుంచి. క్రీ.శ. 968 వరకూ వేములవాడ చాళుక్యులు పాలించారు. మొదల్లో వీళ్ల రాజధాని బోధన్. తర్వాత వేములవాడకు మారింది. ఈ చాళుక్యులు బోధన్‌లోనూ, వేములవాడలోని బీమేశ్వర, నగరేశ్వర, కేదారేశ్వర, రాజరాజేశ్వరాలయాలను నిర్మించి తెలంగాణ ఆలయశైలిని ప్రారంభించారు.

చాళుక్య వంశీయుడైన రెండో తైలపుడు క్రీ.శ. 972-73లో స్వతంత్రుడై, కల్యాణ నగరం నుంచి పాలన సాగించాడు. దాంతో ఆ వంశాన్ని కల్యాణ చాళుక్యులన్నారు. రాష్ట్రకూట, వేములవాడ చాళుక్యుల భూభాగాన్ని స్వాధీనం చేసుకున్న వీళ్లు క్రీ.శ. 1189 దాకా పాలించారు. చొప్పదండి, ధర్మపురి, రాయికల్, నగునూరు, నాంచెర్ల, తోటపల్లి, నందిమైడారం, పటాన్‌చెరు, నందికంది, పానగల్లు, సోమశిల, గంగాపురం, పూడూరు, నిజామాబాదు, పొన్నోలు, కర్నూలు జిల్లా పెదుతంబళం, శ్రీశైలంలలో కల్యాణ చాళుక్యులు అనేక ఆలయాలను నిర్మించారు. జైన, శైవ, వైష్ణవ మతాలను ఆదరించారు. సాగునీటి కోసం రాజ్యమంతటా చెరువులు, కుంటలు తవ్వించి, తర్వాతి కాలపు కాకతీయులకు మార్గదర్శకులయ్యారు.

క్రీ.శ. 11-12 శతాబ్దాల్లో కందూరు నుంచి మరో చోళ శాఖ ఇప్పటి మహబూబ్‌నగర్ నల్లగొండ జిల్లాల భూభాగా ఏలింది. ముందుగా కల్యాణ చాళుక్యులు, తర్వాత కాకతీయులకు సామంతులుగా ఉన్న కందూరు చోళులు కొలనుపాక, మల్లేశ్వరం, వర్ధమానపురం,

పానగల్లు, అనిమెల, పేరూరు, జూపల్లి, సిరికొండల్లో దేవాలయాలను నిర్మించారు. చెరువులు తవ్వించారు. వీళ్ళకి సమాంతరంగా హైహయులు పల్నాడు, కోనసీమల్లోనూ, నెల్లూరు చోళులు నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోనూ, ముదిగొండ చాళుక్యులు ఖమ్మంలోని కొంత ప్రాంతంలో అధిపత్యం వహించారు.

## ఓరుగల్లు కీర్తిపతాకం

కల్యాణ చాళుక్యుల సామంతులుగా కాకర్త్యగుండనతో ప్రారంభమైన కాకతీయుల పాలన రుద్రదేవుడితో స్వతంత్ర రాజ్యంగా ఎదిగి, ప్రతాపరుద్రిడితో అంతమైంది. కాకతీయ ప్రభువులు తెలంగాణ, కర్ణాటక తూర్పు ప్రాంతం, రాయలసీమ, ఆంధ్ర తీరాలను పాలించి మొత్తం తెలుగునేలను ఏకం చేశారు. కల్యాణ చాళుక్య సంప్రదాయాలకు మెరుగులు దిద్ది, విలక్షణ శైలిలో అనేక నిర్మాణాలు చేపట్టారు. వేయిస్థంభాల గుడి, వరంగల్లు కోటలోని శంభుని గుడి, కీర్తి తోరణాలు తదితరాలను నిర్మించారు. పాకాల, రామప్ప, గణపురం లక్కవరం లాంటి చెరువులను తవ్వించారు. దేశ, విదేశీ వర్తక వాణిజ్యంతోపాటు, సముద్ర వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి మోటుపల్లి అభయ శాసనాన్నిచ్చారు. సంస్కృత, తెలుగు సాహిత్యాన్ని పోషించి ప్రజారంజక పాలన అందించారు.

వరంగల్లు క్రీ.శ. 1323లో ఢిల్లీ సుల్తానుల వశం కావటంతో కాకతీయ సామ్రాజ్యం అంతరించింది. తర్వాత ముసునూరి నాయకులు క్రీ.శ. 1325 నుంచి 1368 వరకూ రేకపల్లి రాజధానిగా ఖమ్మం, వరంగల్ జిల్లాల్లోని కొంత భాగాలను పాలించారు. ఇటు ప్రోలయవేమారెడ్డి నాయకత్వంలో అద్దంకి రాజధానిగా క్రీ.శ. 1325లో రెడ్డిరాజ్యం ఆవిర్భవించింది. తర్వాత కొండవీడు, రాజమహేంద్రవరం, కందుకూరు, చందోలు శాఖలుగా వందేళ్ల తీరాంధ్రను పాలించిన రెడ్డిరాజులు. సాహితీ కళారంగాలకు సేవ చేసారు. సాంఘిక, ఆర్థిక రంగాల్లో ముందంజ వేశారు. ప్రోలయవేముడి తర్వాత వచ్చిన అనవోతారెడ్డి (క్రీ.శ. 1354-64) రాజధానిని అద్దంకి నుంచి కొండవీడుకు మార్చాడు. రెడ్డిరాజు త్రిపురాంతకం, తంగెడ, అమీనాబాదు, కేతవరం, ద్రాక్షరామం, సర్పవరం, కోరుకొండ మొదలైన దేవాలయాలను, 84 గిరి దుర్గాలను నిర్మించారు. ఇదేకాలంలో కాకతీయుల పాలనలో పాలుపంచుకున్న రేచర్ల వెలమలు క్రీ.శ. 1335 నుంచి తెలంగాణలో స్వతంత్ర పాలన సాగించారు. మొదట్లో రాచకొండ, తర్వాత దేవరకొండ దుర్గాల నుంచి రాజ్యంచేశారు. క్రీ.శ. 1475 వరకూ సాగిన వీళ్ల ఏలుబడిలో సంగీత, సాహిత్య, నృత్యం రంగాలకు చేయూత లభించింది.

Prepp Your Personal Exams Guide



**121.** ఎవరి నాయకత్వంలో రెడ్డి రాజ్యం ఆవిర్భవించింది ?

(1) ప్రోలయ వేమారెడ్డి

(2) తైలపుడు

(3) విజయాదిత్యుడు

(4) కళ్యాణ చాళుక్యరాజు

**122.** వరంగల్లు ఢిల్లీ సుల్తానుల వశమైన సంవత్సరం

(1) క్రీ.శ. 1325

(2) క్రీ.శ. 1368

(3) క్రీ.శ. 1323

(4) క్రీ.శ. 1354

**123.** కాకతీయ సామ్రాజ్యము ఎప్పుడు అంతరించింది ?

(1) క్రీ.శ. 1325

(2) క్రీ.శ. 1368

(3) క్రీ.శ. 1323

(4) క్రీ.శ. 1354

**124.** రాష్ట్రకూట రాజ్యం ఏర్పడిన సంవత్సరం

(1) క్రీ.శ. 1972

(2) క్రీ.శ. 968

(3) క్రీ.శ. 650

(4) క్రీ.శ. 755

**125.** ఈ క్రింది వాటిలో 'సపాదలక్ష' గా పిలవబడిన ప్రాంతాలు

(1) ఆలంపురం – మియాపూర్

(2) పాతకోట - బంద్రతాంద్రపాడు

(3) కరీంనగర్ - నిజామాబాద్

(4) భీమేశ్వర - నగరేశ్వర

**126.** వేములవాడ చాళుక్యుల మొదటి రాజధాని

(1) బోధన్

(2) వేములవాడ

(3) తేటపల్లి

(4) చొప్పదండి

**127.** బాదామి చాళుక్యులలో చివరివాడు

(1) తైలపుడు

(2) విజయాదిత్యుడు

(3) కళ్యాణ చాళుక్య రాజు

(4) దంతిదుర్గుడు

**128.** కాకతీయుల పాలన ఎవరితో అంతమైంది ?

(1) రుద్ర దేవుడు

(2) ప్రోలయ వేమారెడ్డి

(3) ప్రతాపరుద్రుడు

(4) రెండో తెలపుడు

www.prepp.in

Prepp Your Personal Exams Guide



**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన వ్యాస భాగమును చదివి, **129** నుండి **135** వరకు వున్న ప్రశ్నలకు సరైన సమాధానములు రాయండి.

**ఆస్ట్రేలియా** : భూమికి దక్షిణార్ధ-గోళంలో ఉన్న ఆస్ట్రేలియా, ప్రపంచంలో ఆరవ అతి పెద్ద దేశం. ప్రపంచంలో అతి పెద్ద ద్వీపం కూడా. తూర్పు తీరాన పసిఫిక్ మహా సముద్రం; పశ్చిమ తీరాన హిందూ మహా సముద్రం; దక్షిణ కోస్తాతీరాన దక్షిణ సముద్రం; ఉత్తర తీరాన తైమోర్ అరాఫురా సముద్రాలు; ఆగ్నేయాన – (ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌కి మధ్య) తస్మాన్ సముద్రం; ఈశాన్యాన కోరల్ సముద్రంతో ఆస్ట్రేలియా చుట్టూ సరిహద్దులుగా ఏడు సముద్రాలు. ఉన్న భూభాగంలో ఎక్కువ భూభాగం ఆరిడ్ ఎడారితో నిండి ఉంది.

200 వరకూ భాషలు, మాండలికాలూ ఉన్నాయి, అందులో 45 దేశీయమైన భాషలు. ఆంగ్లం కాకుండా ప్రచలిత భాషల్లో ఇటాలియన్, గ్రీక్, అరబ్బీ, కంటొనీస్, వియత్నమీస్, మండరీన్ భాషలు ఉన్నాయి. 64 శాతం ప్రజలు క్రైస్తవ మతస్థులు, 19 శాతం ఏ మతానికీ చెందిన వారు కాదు. మిగతా వారిలో కొందరు ఇస్లాం, మరికొందరు బౌద్ధ మతస్థులు.

**ఆస్ట్రేలియా చరిత్ర :** హిమయుగం అంత్యదశలో 50 వేల సంవత్సరాల క్రితం, ఆగ్నేయాసియా నుండి, పడవల్లో వచ్చిన ఆదిమవాసులు అక్కడ మొట్టమొదట స్థావరం ఏర్పరుచుకున్న వారు. దాదపు పది లక్షలమంది వరకూ ఆదిమవాసులు, ఆ మహాద్వీపమంతా చెదిరిపోయి వారి వేటకు, తిండికి, ఉండేందుకు అనుకూలమైన ప్రదేశాల్లో ఉండిపోయారు. 300 వరకూ తెగలు, 250 భాషలు, 700 మాండలికాల్లో వారు మాటాడుకునేవారని అంచనా, ఒకవిధమైన అధ్యాత్మిక అనుబంధంలో అద్యంతరహితమైన స్వప్నమయ మాయా ప్రపంచంలో ఆయా ప్రదేశాల్లో వారంతా బతికేవారు.

1601 లో పోర్చుగీస్ వాసి మాన్యూల్ గోధినో డె ఎరెడియ, 1605లో స్పెయిన్ వాసి లూయిస్ వేజ్ డె టోర్రెస్ ఈ ప్రాంతాన్ని చూసామని చెప్పినా, 1606లో డచ్ నివాసి విలియం జాన్సూన్ అక్కడకు చేరిన మొదటివాడు. ఆ తరువాత డచ్ నావికులు ఆ ప్రదేశాన్ని సందర్శించి వారే న్యూహోలండ్‌గా దానికి నామకరణం చేశారు. అలా 17వ శతాబ్దంలో యూరప్ నుండి అన్వేషకులు అప్పటి న్యూహోలండ్‌గా పిలవబడ్డ ఆ ప్రాంతాన్ని కనుగొన్నారు. దరిమిలా 1770లో నౌకాధిపతి జేంస్ కుక్ తూర్పు కోస్తాతీరం ద్వారా ప్రవేశించి, ఆ మహాద్వీపాన్ని బ్రిటీష్ సామ్రాజ్యంలోని భాగంగా ప్రకటించుకున్నాడు. ఈ కొత్త ప్రాంతాన్ని వాడుకుందుకు వీలుగా 26 జనవరి 1788 న, 1500 మందితో, అందులో ఎక్కువ భాగం ఖైదీలతో మొట్టమొదటి నౌకాదళం సిడ్నీ ఓడరేవుకి వచ్చిచేరింది. అప్పటి నుండి అది బ్రిటన్ నుండి, నేరస్థుల్ని, దివాలా తీసిన వారిని, పనికిరాని వారిని తెచ్చి నింపే ప్రదేశంగా బ్రిటీష్ వారికి ఆ ప్రాంతం చాన్నాళ్ళు పనికొచ్చింది. ఆస్ట్రేలియా ఒక విశాలమైన కారాగారంగా మార్చబడింది. 1790 నాటికి బ్రిటన్ నుండి ఖైదీలో కాకుండా, భూమ్యాక్రమణ దారులు, ప్రభుత్వాధికారులు, మధ్య తరగతి వృత్తిపరులు, వ్యాపారాల కోసం, ధనార్జన కోసం, అదృష్టాన్ని వెతుక్కుంటూ వచ్చే అక్కడి సామాన్య జనం సైతం రావడం మొదలైంది. అది తతిమా యూరప్ దేశాలకూ పాకింది. ఖైదీలు అత్యంత దుర్భరమైన జీవితం గడపాల్సొండేది. కొన్ని శతాబ్దాలుగా ఉన్న ఆదిమవాసుల్ని అణగదొక్కి వారిని తరిమే ప్రయత్నాల్లో, కొత్తగా వచ్చిన వలసవాదులు ఉండేవారు. బ్రిటన్ నుండి వలసవాదులు 1835 నాటికి, బ్రిస్బేన్, పెర్త్, మెల్‌బోర్న్, అడిలైడ్ లాంటి ప్రదేశాల్లో స్థిరపడిపోయారు. న్యూ సౌథ్ వేల్స్ లోను మధ్య విక్టోరియాలోనూ బంగారం లభ్యం కావడంతో ప్రపంచం నలుమూలల్నుండి ఆ బంగారం

గనుల్లో పనిచేసేందుకు వలసలు ఎక్కు-వయాయి. వాటిమూలంగా అప్పటికే అక్కడున్నవారు, కొత్తగా వస్తున్న వారి మధ్య ఎప్పుడూ సంఘర్షణ వాతావరణం ఉండేది. బంగారం మూలంగా వచ్చిన సంపదతో సిడ్నీ లాంటి అనేక నగరాలు అభివృద్ధి చెందాయి. 1 జనవరి 1901 లో, న్యూ సౌథ్ వేల్స్, క్వీన్స్ లాండ్, విక్టోరియా, సౌథ్ ఆస్ట్రేలియా, టాస్మేనియా, వెస్టెర్న్ ఆస్ట్రేలియా – ఈ ఆరు రాష్ట్రాలతో కూడిన ఆస్ట్రేలియా దేశంగా ప్రకటించబడింది. సుమారు 200 దేశాల నుండి వచ్చిన వలసవాదుల దేశం అది. “మొదటిసారిగా చరిత్రలో, మా మహాద్వీపానికింకో దేశముంది, మా దేశానికో మహాద్వీపముంది” అని ఆ దేశ ప్రజలందరూ గర్వపడ్డారు. రెండు ప్రపంచ యుద్ధాల్లోనూ ఆస్ట్రేలియా పాల్గొంది. ఆ యుద్ధాల్లో అనేకమంది చనిపోయారు. అనేకమంది గాయపడ్డారు. యుద్ధాలనంతరం వివిధ ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో ఆస్ట్రేలియా ఒక సంపన్న దేశంగా మారింది. 1945 నుండి 1965 వరకూ వలసల్ని అరికట్టే చట్టం అమలులో ఉంచారు. సమయానుకూలంగా అవసరంకొద్దీ అందులో మార్పులు ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. ఈ చట్టాల మూలంగా ఆస్ట్రేలియా, ఆస్ట్రేలియా వాసులకే అన్న భరోసా అక్కడి ప్రజలకు కల్పించగలిగారు.

**129.** ఆరు రాష్ట్రాలలో కూడిన దేశంగా ఆస్ట్రేలియా ప్రకటింపబడిన సంవత్సరం.
(1) 1901
(2) 1835
(3) 1965
(4) 1790

**130.** 1788 జనవరి 26న ఆస్ట్రేలియా చేరిన బ్రిటీష్ పడవలోని సభ్యుల సంఖ్య ?
(1) 1605 (2) 1770
(3) 1790 (4) 1500

**131.** ఆస్ట్రేలియాను బ్రిటీష్ సామ్రాజ్యంలో భాగంగా ప్రకటించిందెవరు ?
(1) మాన్యూల్ గోధినోడె
(2) లూయిస్ వేజ్‌డె
(3) జేంస్ కుక్
(4) విలియం జాన్సూన్

**132.** మాన్యూల్ గోధినో ఆస్ట్రేలియా సందర్శించినట్లు చెప్పబడిన సంవత్సరం
(1) 1605 (2) 1601
(3) 1606 (4) 1770


**133.** ఆస్ట్రేలియాలోని దేశీయ భాషల సంఖ్య
(1) 200 (2) 45
(3) 64 (4) 19

**134.** ఆస్ట్రేలియాకు తూర్పు తీరాన ఉన్న సముద్రం
(1) తైమూర్
(2) అరాఫురా సముద్రం
(3) తస్మాన్ సముద్రం
(4) పసిఫిక్ మహాసముద్రం

**135.** ఆస్ట్రేలియాలో వలసలను అరికట్టే చట్టం అమలైన కాలం
(1) 1601 – 1606
(2) 1606 – 1670
(3) 1945 – 1965
(4) 1835 – 1901

**136.** విస్తృత పఠన అనేది పిల్లల యొక్క ఆసక్తులను ఈ దిశగా ప్రోత్సహిస్తుంది.
(1) పరిచయంలేని పదాల అర్థాన్ని వెతక్కునేందుకు.
(2) వాచకంలో వాడిన వ్యాకరణ సామగ్రివైపు.
(3) కవితా గానం.
(4) వాచకాన్ని ఆనందం కొరకు చదవటం.

**137.** 'లేహ్' గురించిన ఒక అధ్యాయాన్ని అధ్యాపకురాలు మొదలు పెట్టబోతోంది. ప్రారంభానికి ముందు ఆమె ప్రఖ్యాత స్థలాలను గురించిన చిత్రాన్ని నల్లబల్లపై వ్రాసి, చర్చను మొదలు పెడుతుంది.




బ్లాక్ బోర్డ్‌పై అధ్యాపకురాలు చిత్రించిన బొమ్మ ఒక
(1) రాష్ట్ర పటం (State Map)
(2) భావన పటం (Concept Map)
(3) అంశ పటం (Thematic Map)
(4) పట చిత్రణ పరికరం (Mapping device)

**138.** పిల్లలు రాయటం ఎప్పుడు సమర్థంగా ఎప్పుడు నేర్చుకుంటారంటే ఆ రాయవలసిన భాగాన్ని ______
(1) ఉపాధ్యాయురాలు వారికి డిక్టేట్ చేసినప్పుడు.
(2) విద్యార్థులకు సంబంధించిన విషయమై ఉండి అర్థవంతంగా ఉన్నప్పుడు.
(3) ఉపాధ్యాయురాలికి సంబంధిత విషయము, సంస్కృతి అయినప్పుడు.
(4) అది పలకబడే ధ్వనికి, లిఖిత రూపానికి మధ్య లింకు ఉన్నప్పుడు.

**139.** ఈ క్రింది వాటిలో ఏది 'ప్రొడక్ట్ అప్రోచ్' గురించి వాస్తవం కాదు.
(1) ఇది పూర్తిగా ఉపాధ్యాయ కేంద్రకం.
(2) ఇది ప్రవర్తనాయుత నమూనా మీద ఆధారపడి ఉంది.
(3) ఇది పూర్తి చేయబడిన ఉత్పాదితం మీద దృష్టి పెడుతుంది.
(4) ఇది ఉత్పత్తి మీద, భావాలను పుట్టించడంపైన దృష్టి పెడుతుంది.

**140.** ప్రాసెస్ అప్రోచ్‌కి సంబంధించిన రాసే పని మొదలు పెట్టేటప్పుడు ఉపాధ్యాయురాలు వాడకూడనది
(1) మేథో మథనం
(2) నోట్సు డిక్టేటు చేయటం
(3) చిత్తుప్రతి రాయటం
(4) ప్రూఫు రీడింగ్

**141.** రోల్ ప్లే అనేది ప్రతిభాషా తరగతి గదిలో అంతర్భాగంగ ఉండాలి. ఎందుకంటే ?
(1) విద్యార్థులు స్వేచ్ఛగా గాలి కబుర్లు చెప్పుకునేందుకు వీలు కల్పిస్తుంది.
(2) అది తరగతి గది సమర్థవంతం నిర్వహించే నైపుణ్యం.
(3) అది విద్యార్థులు కథను గుర్తుపెట్టుకునేట్లు చేస్తుంది.
(4) అది విద్యార్థులను అర్థవంతమైన సంభాషణలో ఉండేట్లు చేస్తుంది.

**142.** మీరు విద్యార్థులను ఇచ్చిన వస్తువు/అందం మీద సృజనాత్మకంగా చిన్న కవిత రాయమని కోరినప్పుడు వారు దీనిని ఉపయోగిస్తారు.
(1) సృజనాత్మక ఆలోచన
(2) సహానుభూతితో కూడిన ఆలోచన
(3) సానుభూతితో కూడిన ఆలోచన
(4) సాంస్కృతిక ఆలోచన

Prepp
Your Personal Exams Guide



**143.** విద్యార్థులను మంచి పాఠకులుగా చేయడానికి పద సంపద వృద్ధి అనేది చాలా ముఖ్య కారకం. పద సంపదను పెంపొందించు కోవటంలో ఈ క్రింది వాటిలో ఏది ఉత్తమ వ్యూహం ?

(1) విద్యార్థులు విస్తృతమైన సమానార్థక, వ్యతిరేకార్థక పద జాబితాను కంఠస్తం చేస్తారు.

(2) కొత్త పదాలు ఎదురైనప్పుడల్లా విద్యార్థు నిఘంటువులు సంప్రదిస్తారు.

(3) వాచికంలో కఠిన పదాలను కీగ్రీత ద్వారా గుర్తించి వాటిలో వాక్యాలు రూపొందిస్తారు.

(4) విద్యార్థులు పదాల అర్థాలను తెలుసుకోవటానికి సందర్భాన్ని ఊహించటం నేర్చుకుంటారు.

**144.** ఒక ఉపాధ్యాయుడు ఒక పిల్లవాడి జీవితంలో ప్రముఖ సంఘటనలను గమనించి వాటిని కథన రూపంలో నమోదు చేస్తాడు. దీనిని ఇలా అంటారు.

(1) రబ్రిక్స్ (Rabrics)

(2) పోర్ట్‌ఫోలియో (Portfolio)

(3) అబ్జర్వేషన్ (Observation)

(4) ఎనెక్‌డోటల్ రికార్డ్ (Anecdotal record)

**145.** ఈ క్రింది వాటిలో ఏది ఫలప్రదమైన భాషణ కార్యకలాప లక్షణం ?

(1) అసమతుల్యంగా విద్యార్థులు పాల్గొనటం.

(2) పిల్లలు మాట్లాడేందుకు అవకాశమిచ్చే ఒక కార్యక్రమం.

(3) పిల్లలు కేవలం లక్ష్య భాషలో మాత్రమే మాట్లాడేందుకు రూపుదిద్దబడటం.

(4) తమ వైపు దృష్టి చూపడం ఆశించే వారిని సమర్థవంతమైన తరగతి గది నిర్వహణ కొరకు అధికంగా మాట్లాడేందుకు అనుమతించటం.

**146.** వైగాట్‌స్కీ దృష్టిలో ఒక భాషను నేర్చుకోవటంలో అత్యంత కీలక అంశం

(1) సామాజిక సంపర్కం (2) పాఠ్యపుస్తకం

(3) రేడియో (4) నిఘంటువు

**147.** ఈ క్రింది వాటిలో ఏ కార్యకలాపము ఉత్తమ భాషణ కౌశలాన్ని అభ్యాసాన్ని బాగా సమర్థిస్తుంది ?

(1) విద్యార్థులు ఒక అంశానికి సంబంధించిన ఒక చిన్న ప్రెజంటేషన్ ఇస్తారు.

(2) ఉపాధ్యాయుడు వారికి ప్రయోజనాత్మక డిక్టేషన్ ఇస్తాడు.

(3) విద్యార్థులు తమకు ఇవ్వబడిన ఆధారాలలో కథకు సంబంధించిన తమ కథనాన్ని చెపుతారు.

(4) విద్యార్థులు ఒక మంచి ప్రాజెక్టు నివేదిక రూపొందిస్తారు.

**148.** విద్యార్థులకు తమ అధ్యయనంలో ఏ దశలో తమ పూర్వజ్ఞానాన్ని, తాము కొత్తగా గ్రహించిన జ్ఞానంతోనూ, తమ తరగతి గది బాహ్య ప్రపంచంలోనూ సంబంధం, కల్పించుకునేందుకు సాధ్యమవుతుంది.

(1) పూర్వ పఠనం (pre-reading)

(2) చదివే క్రమంలో (while- reading)

(3) చదివే ముందు (before-reading)

(4) చదివాక (post-reading)

**149.** జ్ఞానవాది (congnitivist) ప్రకారం పిల్లలు భాషను సమర్థవంతంగా ఎప్పుడు నేర్చుకుంటారంటే ?

(1) ఉపాధ్యాయురాలు తరగతి గదిని నియంత్రించి, పిల్లలకు ఏ కొంచెం అవకాశం ఇవ్వనప్పుడు.

(2) ఉపాధ్యాయురాలు విద్యార్థులను వ్యాకరణ సూత్రాలు బట్టీపట్టమని ప్రోత్సహిస్తుంది.

(3) 'నల్లబల్ల'ను చూచి విద్యార్థులు సమాధానాలను చక్కగా కాపీ చేస్తారు.

(4) పిల్లలు అనేక నైపుణ్యాలలో కూడిన కార్యకలాపాలు, అభ్యాసాలలో పాల్గొనేట్లు ఉపాధ్యాయురాలు ప్రోత్సహిస్తుంది.

**150.** ఒక మంచి ఉపాధ్యాయుడు చేయగలిగేది ?

(1) ఒక పదాన్ని ఎలా పలకాలో అర్థం చేసుకుంటాడు.

(2) ఉద్దేశ్యం ఎలా వాడబడిందో గుర్తిస్తాడు.

(3) అడిగిన ప్రశ్నకు సరిగా స్పందిస్తాడు.

(4) ప్రతి పదాన్ని కచ్చితంగా పలుకుతాడు.

www.prepp.in



## SPACE FOR ROUGH WORK

Your Personal Exam Guide

www.prepp.in
Prepp
Your Personal Exams Guide



క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :

1. వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయలనేది మీకు ఇవ్వబడిన బుక్‌లెట్ లో వివరించటం జరిగింది. సమాధానాలు రాయటానికి ముందు జాగ్రత్తగా చదివి రాయండి.
2. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ-2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే నీలి బాల్-పెన్నుతో నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.
3. పరీక్షార్థి జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.
4. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.
5. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.
6. ఓ ఎమ్ ఆర్ సమాధాన పత్రంలోని కోడెడ్ సమాచారాన్ని ఒక యంత్రం పరిశీలిస్తుంది. అందువల్ల ఏ సమాచారాన్ని అసమగ్రంగా వదిలి వేయవద్దు. అలాగే ఆ సమాచారం అడ్మిట్ కార్డులో ఇవ్వబడిన సమాచారానికి భిన్నంగా వుండకూడదు.
7. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.
8. పరీక్ష హాలు/గదిలోకి నిషేధించబడిన మొబైల్ ఫోన్లు, వైర్‌లెస్ సమాచార పరికరాలు (అవి స్విచ్-ఆఫ్ చేసినా కూడా) తీసుకొని రాకూడదు. దీని అతిక్రమించటం అనేది పరీక్షలో అక్రమానికి పాల్పడటంగా పరిగణించబడుతుంది. అందుకు తగిన చర్య తీసుకోనబడుతుంది. ఆ చర్య పరీక్ష రద్దు చేయటం కూడా కావచ్చు.
9. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.
10. పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.
11. పరీక్షార్థి జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది.
12. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.
13. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.
14. పరీక్షా పుస్తకం, మరియు జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితుల లోనూ వేరు చేయకూడదు.
15. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

www.prepp.in



**निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :**

1. जिस प्रकार से विभिन्न प्रश्नों के उत्तर दिए जाने हैं उसका वर्णन परीक्षा पुस्तिका में किया गया है, जिसे आप प्रश्नों का उत्तर देने से पहले ध्यान से पढ़ लें ।
2. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह **काले/नीले बॉल पॉइन्ट पेन** से भरें । एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है ।
3. परीक्षार्थी सुनिश्चित करें कि इस उत्तर पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ । परीक्षार्थी अपना अनुक्रमांक उत्तर-पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें ।
4. परीक्षा पुस्तिका एवं उत्तर पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं उत्तर पत्र के संकेत या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी ।
5. परीक्षा पुस्तिका / उत्तर पत्र में दिए गए परीक्षा पुस्तिका संकेत व संख्या को परीक्षार्थी सही तरीके से हाज़िरी-पत्र में लिखें ।
6. OMR उत्तर पत्र में कोडित जानकारी को एक मशीन पढ़ेगी । इसलिए कोई भी सूचना अधूरी न छोड़ें और यह प्रवेश-पत्र में दी गई सूचना से भिन्न नहीं होनी चाहिए ।
7. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश-पत्र के सिवाय किसी प्रकार की पाठ्य-सामग्री, मुद्रित या हस्तलिखित, कागज़ की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है ।
8. मोबाइल फोन, बेतार संचार युक्तियाँ (स्वीच ऑफ अवस्था में भी) और अन्य प्रतिबंधित वस्तुएँ परीक्षा हॉल/कक्ष में नहीं लाई जानी चाहिए । इस सूचना का पालन न होने पर इसे परीक्षा में अनुचित साधनों का प्रयोग माना जाएगा और उनके विरुद्ध कार्यवाही की जाएगी, परीक्षा रद्द करने सहित ।
9. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-पत्र दिखाएँ ।
10. केन्द्र अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें ।
11. कार्यरत निरीक्षक को अपना उत्तर पत्र दिए बिना एवं हाज़िरी-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल/कक्ष नहीं छोड़ेंगे । यदि किसी परीक्षार्थी ने दूसरी बार हाज़िरी-पत्र पर हस्ताक्षर नहीं किए, तो यह माना जाएगा कि उसने उत्तर पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा । **परीक्षार्थी अपने बाएँ हाथ के अंगूठे का निशान हाज़िरी-पत्र में दिए गए स्थान पर अवश्य लगाएँ ।**
12. इलेक्ट्रॉनिक / हस्तचालित परिकलक का उपयोग वर्जित है ।
13. परीक्षा हॉल/कक्ष में आचरण के लिए परीक्षार्थी बोर्ड के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं । अनुचित साधनों के सभी मामलों का फैसला बोर्ड के नियमों एवं विनियमों के अनुसार होगा ।
14. किसी हालत में परीक्षा पुस्तिका और उत्तर पत्र का कोई भाग अलग न करें ।
15. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी हॉल / कक्ष छोड़ने से पूर्व उत्तर पत्र कक्ष-निरीक्षक को अवश्य सौंप दें । परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं ।**

**READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY:**

1. The manner in which the different questions are to be answered has been explained in the Test Booklet which you should read carefully before actually answering the questions.
2. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with **Black/Blue Ball Point Pen** on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
3. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Answer Sheet.
4. Handle the Test Booklet and Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and Answer Sheet Code or Number), another set will be provided.
5. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet / Answer Sheet in the Attendance Sheet.
6. A machine will read the coded information in the OMR Answer Sheet. Hence, no information should be left incomplete and it should not be different from the information given in the Admit Card.
7. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the examination hall/room.
8. Mobile phones, wireless communication devices (even in switched off mode) and the other banned items should not be brought in the examination halls/rooms. Failing to comply with this instruction, it will be considered as using unfair means in the examination and action will be taken against them including cancellation of examination.
9. Each candidate must show on demand his / her Admit Card to the Invigilator.
10. No candidate, without special permission of the Centre Superintendent or Invigilator, should leave his / her seat.
11. The candidates should not leave the Examination Hall/Room without handing over their Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where a candidate has not signed the Attendance Sheet second time will be deemed not to have handed over the Answer Sheet and dealt with as an unfair means case. **The candidates are also required to put their left hand THUMB impression in the space provided in the Attendance Sheet.**
12. Use of Electronic / Manual Calculator is prohibited.
13. The candidates are governed by all Rules and Regulations of the Board with regard to their conduct in the Examination Hall/Room. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Board.
14. No part of the Test Booklet and Answer Sheet shall be detached under any circumstances.
15. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator in the Hall / Room.** ***The candidates are allowed to take away this Test Booklet with them.***